

2లో

## 21 మంది సర్పంచుల రాజీనామా

### - ఎమ్మెల్యే బుర్రా టికెట్ ఎఫెక్ట్

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 20 శనివారం సంపుటి : 28 సంచిక : 15

# విగ్రహం పెట్టి దళితులను మభ్య పెట్టలేవు

### - సిఎం జగన్ పై ఎరిక్షన్ బాబు సెటైర్స్




అగ్ని న్యూస్, ఎర్రగొండపాలెం: అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసే అర్హత సిఎం జగన్ రెడ్డికి లేదని, విగ్రహం పెట్టి దళితులను మభ్య పెట్టలేవు అని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు వ్యాఖ్యానించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసే అర్హత జగన్ రెడ్డికి లేదని దళితులకు తాను మేనమామ అని చెప్పుకుంటూ దళితులను మోసం చేశాడని ఆరోపణలు చేశారు. 4లక్షల మంది దళిత సోదరులకు టిడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశావు అంటూ ఎద్దేవా చేశారు. దళిత బిడ్డలు విదేశాల్లో విద్య నభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేడ్కర్ విదేశీ విద్యాపథకాన్ని నాలు గేళ్లుపాటు అటకెక్కించి, అంబేడ్కర్ పేరు తొలగించి.. జగన్ రెడ్డి విదేశీ విద్యగా మార్చి అంబేద్కర్ ను అవమానపరిచావు అని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖాల్లో ఖాళీగా ఉన్న 50 వేల బ్యాక్ లాగ్

2లో

## వైకాపా ప్రభుత్వ వైఫల్యాలపై 28 నుంచి పాదయాత్ర

### - మార్కాపురం జనసేన ఇన్చార్జి కాశీనాధ్



7లో

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకి బయలుదేరిన వైసిపి నాయకులు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: యర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో పెద్దారవీడు మండల జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి, మాజీ జెడ్పిటిసి దుగ్గెంపూడి వెంకటరెడ్డి, వైసీపీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, వైస్ కన్వీనర్ తోకల ఆవుల యాదవ్ , జిల్లెల్ల రామిరెడ్డి ,బద్వేడు సర్పంచ్ కంచర్ల సుబ్బయ్య,డీలర్ కంచర్ల కేశవయ్య ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు విజయవాడ కు బయలు దేరి వెళ్లారు. విజయవాడ లో శుక్రవారం డాక్టర్ అంబేద్కర్ విగ్రహాఆవిష్కరణ కు మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

20 శనివారం,జనవరి 2024

# బొందలపాడులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని బొందలపాడు గ్రామ పంచాయతీలో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ఎంపీడీఓ మార్కాపూర్ తోట చందన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యం పి డి ఓ మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్న ప్రధాని మోడీ కల గురించి ఆమె వివరించారు. ఆమె భారతీయ వారసత్వం, సంస్కృతి, విలువల ప్రాముఖ్యత గురించి వివరించారు. జల్ జీవన్ మిషన్, పీఎం ఆవాస్ యోజన, పీఎం కిసాన్, పీఎం జన్మన్, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, సురక్ష బీమా తదితర పథకాల గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ కిసాన్ మోర్చా ప్రతినిధి బొంతల కృష్ణ, గ్రామ సర్పంచ్ , మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మహేశ్వరరెడ్డి, హర్ష, ఇతర సభ్యులు ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు.

# విజయవాడ తరలివెళ్లిన వైకాపా నాయకులు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు త్రిపురాంతకం మండలం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. శుక్రవారం యర్రగొండపాలెం నియోజకవర్గం త్రిపురాంతకం పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి నియోజకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విజయవాడ కు బస్సుల్లో బయలు దేరారు.

**అగ్ని ఇప్పుడు మీ చేతిలో :**

# 21 మంది సర్పంచుల రాజీనామా - ఎమ్మెల్యే బుర్రా టికెట్ ఎఫెక్ట్

అగ్ని న్యూస్, కనిగిరి : కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ను కాదని, నియోజకవర్గానికి నారాయణ యాదవ్ ని ఇన్ఛార్జ్ గావైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 21 మంది సర్పంచులు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి రాజీనామాచేస్తున్నట్లు పామూరు మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుసేన్ రెడ్డి తెలిపారు. బీసీ నాయకులుగా బుర్రా నియోజకవర్గం అభివృద్ధికి దోహదపడ్డారని, అటువంటి ఎమ్మెల్యేకు టికెట్ కేటాయించక పోవడం దారుణమన్నారు. వైసీపీ అధిష్టానం పునరాలోచించాలని ఆయన కోరారు.

# విగ్రహం పెట్టి దళితులను మభ్య పెట్టలేవు

పోస్టులను భర్తీ చేస్తానని చెప్పి మోసం చేసిన ఘనత జగన్ కు దక్కుతుంది అని అన్నారు.ఎస్సీ, ఎస్టీ చెల్లిమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' రూ. లక్ష ఇస్తానని మ్యానిఫెస్టోలో చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదు అని పేర్కొన్నారు.15 దళిత నియోజకవర్గాల మధ్యనున్న అమరావతిలో దళిత రాజధానిని నీరుగార్చారని మండిపడ్డారు.కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాసును, ఆయేషా మీరా కేసులో దళిత బిడ్డ సత్యం బాబును ఏళ్ల తరబడి జైలుపాలు చేశారని ఎరిక్షన్ విమర్శించారు.వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన తన డ్రైవర్ సుబ్రమణ్యంను అతి దారుణంగా హతమార్చారని, మాస్కు పెట్టుకోలేదని చీరాల థామస్ పేటకు చెందిన దళిత యువకుడు కిరణ్ ను,డాక్టర్ సుధాకర్ ను పోలీసులు కొట్టి చంపారని ఆయన గుర్తు చేశారు.ఈ విలేకరుల సమావేశంలో యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహావిష్కరణకి బయలుదేరిన వైసిపి నాయకులు

ఎమ్మార్వో ఎం.వి.కృష్ణారెడ్డి, ఎంపీడీవో రాజుకుమార్,ఎంఈఓ శ్రీనివాసులు, ఏపీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి లు, వెలుగు సీసీలు,పర్యవేక్షణలో మండలంలోని అన్నీ గ్రామాల నుంచి బయలుదేరిన వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతరానికి స్ఫూర్తిదాయకం యోగి వేమన జీవితం



## - రెడ్డి సంక్షేమ సేవాసంఘం ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి

అగ్ని న్యూస్,మార్కాపురం: యోగి వేమన జీవితం యువతరానికి స్ఫూర్తి దాయకమని రెడ్డి సంక్షేమ సేవా సంఘం పెద్దలు తెలిపారు.యోగి వేమన జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యోగి వేమన నీతి ,నిజాయితీ, సత్యంతో కూడినటువంటి కొన్ని వేల పద్యాలు పాడి మనకు, మన యువతరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు.యోగి వేమన పాడిన పద్యాలు ఇప్పుడు ఉన్న యువత ఆ పద్యంలోని నీతిని నిజాయితీని తెలుసుకొని చక్కటి మార్గంలో నడవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి మహనీయుని జయంతిని మార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం జరుపుకోవాలని ఎంతో అదృష్టమని ఆ సంఘ సభ్యులు పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వెన్న వెంకట్ రెడ్డి, కోశాధికారి జి.వి.నారాయణరెడ్డి, మార్కాపురం పట్టణ అధ్యక్షులు తిరుమలరెడ్డి వెంకటరామిరెడ్డి ,మండల అధ్యక్షులు కుందూరు రమణారెడ్డి ,కందుల లక్ష్మీరెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, కందుల బలరామిరెడ్డి ,రామకృష్ణా రెడ్డి, రెడ్డి సోదరులు పాల్గొన్నారు.

## లోపాలు లేకుండా కుల గణన సర్వే చేయాలి - నగర పంచాయతీ కమిషనర్ రామకృష్ణయ్య



అగ్ని న్యూస్, గిద్దలూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై రామకృష్ణయ్య ఆధ్వర్యంలో గిద్దలూరు నగర పంచాయతీలో కుల గణన సర్వే శుక్రవారం ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు సంయుక్తంగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా సక్రమంగా నిర్వహించాలని ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సమగ్ర వివరాలు సేకరించాలన్నారు. ఈనెల 19 నుంచి 28వ తేదీ వరకు 10 రోజుల పాటు స్థానికంగా అందుబాటులో లేని ప్రజలు వారి వివరాలను 29వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఐదు రోజులపాటు తమ పరిధిలోని సచివాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగడ్డ సచివాలయ అడ్మిన్ శశిధర్, డేటా ప్రాసెసింగ్ విమల వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహి సి యం జగన్ మోహన్ రెడ్డి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దళితులను ఇంకా మభ్య పెట్టాలని చూస్తున్నాడని టి డి పి నాయకులు మండిపడ్డారు. దళితుల మేనమామ అని చెప్పుకుంటూ దళితులకు అన్యాయం చేశారని, గత ప్రభుత్వ హయంలో చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని నాయకులు తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహిగా చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఎస్సీ కార్పొరేషన్, అంబేద్కర్ విదేశీ విద్య వంటి పథకాలను రద్దుచేసి దళితులను నట్టేట ముంచాడని విమర్శించారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం మండలం టిడిపి దళిత నాయకులు పాల్గొన్నారు.

## భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్నదే ప్రధాని ఆకాంక్ష - ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి



అగ్ని న్యూస్, తర్లుపాడు: 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచ పటంలో చూపాలన్నదే ప్రధానమంత్రి ఆకాంక్ష అని ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అన్నారు. మండల కేంద్రం తర్లుపాడు లోని స్థానిక వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఎంపీడీవో ఎస్. నరసింహులు అధ్యక్షతన భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ భూలక్ష్మి సుబ్బారెడ్డి, అరుణ ఇండేన్ గ్యాస్ ప్రోప్రయిటర్ పోలేపల్లి జనార్దన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూలక్ష్మి మాట్లాడుతూ భారతీయుల వారసత్వ, సంస్కృతి సాంప్రదాయాలను, భారతదేశ ఔన్నత్యాన్ని, విలువల ప్రాముఖ్యతను గురించి వివరించారు. అనంతరం ఎంపీడీవో ఎస్ నరసింహులు,బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన జల జీవన్ మిషన్, పిఎం ఆవాస్ యోజన, పీఎం కిసాన్, పీఎం జన్మన్, సురక్ష బీమా పథకం, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు తదితర పథకాలను, బిజెపి ప్రభుత్వం దేశమంతట ప్రజా ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించడం జరిగింది. కార్యక్రమం అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారులకు ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను, స్టవ్ లను, ఆయుష్మాన్ భారత్ కార్డులను కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వివరాలు, పంచాయతీ కార్యదర్శి వి అచ్యుతరావు, కాలంగి శ్రీనివాసులు, సంబంధిత అధికారులు,బిజెపి నాయకులు గాయం లక్ష్మిరెడ్డి, నాగరాజు, జవ్వాజి కొండలరావు, కరీం భాష , లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మూగచింతలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర




అగ్ని న్యూస్,పొదిలి: పొదిలి మండలం, మూగచింతల గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా బీజేపీ అధ్యక్షులు పి వి శివారెడ్డి, జిల్లా ఇంచార్జ్ పునుగుల రవిశంకర్ పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. అనంతరం హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకటరమణ రావు, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, వికసిత్ భారత్ ప్రోగ్రామింగ్ ఇంచార్జ్ సైకం శివ ప్రసాద్ రెడ్డి, పలువురు మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# నేడు దామచర్ల జనార్దన్ జన్మదినం



## - బైక్ ర్యాలీ ఏర్పాటు చేసిన అభిమానులు

అగ్ని న్యూస్, ఒంగోలు: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు జన్మదినం సందర్భంగా శనివారం ఉదయం 10 గంటలకు ఒంగోలు నగరంలోని మినీ స్టేడియం వద్ద నుండి బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఒంగోలు తె దే పా కార్యాలయం వారు తెలిపారు. ఈ ర్యాలీ ఒంగోలు నగరంలోని మినీ స్టేడియం వద్ద నుండి, చర్చి సెంటర్, మున్సిపల్ కార్యాలయం,కోర్టు సెంటర్, కొనిజేడు బస్టాండ్, సాయిబాబా దేవాలయం, మంగమూరు రోడ్డు జంక్షన్, కర్నూల్ రోడ్డుఫ్లైఓవర్, అద్దంకి బస్టాండ్ మీదగా పార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవడం జరుగుతుందని అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ బైక్ ర్యాలీ నీ విజయవంతం చేయాలని వారు కోరారు. అందరికీ భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలిసిన షేక్ సైదా



అగ్ని న్యూస్, పొదిలి: హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ పెద్దలను రాష్ట్ర నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా ఏపిసిసి సభ్యులు, యర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టి నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సి డబ్ల్యూ సి సభ్యులు యన్.రఘువీరా రెడ్డి వారి స్వగృహములో శాలువా తో సన్మానించారు.అనంతరం మాజీ రాజ్య సభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు ను వారి స్వగృహములో కలసి శాలువాతో సన్మానించి వారి ఆసిస్సులు పొందారు.అలాగే కెనడా నుండి స్వదేశీ ఆగమనమైన సోదర సమానులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డితో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడబలిమి వెంకటేశ్వరరావు తో పాటు కొండెపి నియోజకవర్గ బాద్యులు బొడ్డు సతీష్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దర్శి యువ నాయకులు కైపు వెంకట కృష్ణారెడ్డి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన దామచర్ల



అగ్ని న్యూస్, ఒంగోలు: ఒంగోలు నగరంలో పలువురు టీడీపీ నాయకుల కుటుంబ సభ్యులని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పరామర్శించారు.ముందుగా నగరంలోని 48వ డివిజన్ నందు టీడీపీ నాయకులు పాదర్తి సుజాత కుమారుని సంవత్సరీకం సందర్బంగా వారిఇంటికి వెళ్ళి పరామర్శించారు. అనంతరం నగరంలోని 47 వ డివిజన్ నందు టీడీపీ నాయకులు కొక రామును పరామర్శించారు.

## సీనియర్ సిటిజన్ నాగూర్ రావు మృతి



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండల కేంద్రం త్రిపురాంతకం లో నివసిస్తున్న సరిదె నాగుర్ రావు (92) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. నాగుర్ రావు కుమారుడు సూర్యనారాయణ బాబు త్రిపురాంతకం మండలం సాక్షి విలేకరిగా పనిచేస్తున్నారు. బాబు ఆర్ఎస్ఎస్ లో నెల్లూరు విభాగ్ సహ భౌద్దిక్ ప్రముఖ్ గా ఉన్నారు. నాగుర్ రావు మృతి పట్ల మండలంలోని పలు పార్టీల నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అంత్యక్రియలు శనివారం ఉదయం నిర్వహిస్తున్నట్లు బాబు తెలిపారు.

## ప్రతి ఒక్కరు శక్తి మేర పనిచేసి పార్టీని అధికారంలోకి తేవాలి - కందుల




అగ్ని న్యూస్, పొదిలి: ప్రతి ఒక్కరూ శక్తి మేర పనిచేసి పార్టీని అధికారంలోకి తేవాలని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తెలిపారు. పొదిలి పట్టణంలోని 3, కాటూరివారిపాలెంలోని 18,19,పాటు బుచ్చెనపాలెం, రాజుపాలెం ల వార్డుల బూత్ కమిటీ, వార్డ్ కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశామయ్యారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ బూత్ కమిటీలు, వార్డు కమిటీలు ప్రతి ఇంటిని సందర్శించాలని రాబోయే ఎన్నికలకు వచ్చే రెండు నెలలు చాలా కీలకమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డ్ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## బిజెపి ఎంపి లక్ష్మణ్ ను కలసిన డాక్టర్ ఏలూరి

అగ్ని న్యూస్, మార్కాపురం: భారతీయ జనతా పార్టీ జాతీయ ఓబిసి కమిటి అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు,ఆ పార్టీ పార్లమెంటు బోర్డు సభ్యులు ప్రొఫెసర్ లక్ష్మణ్ ను శుక్రవారం ఎస్ ఆర్సీ లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో డాక్టర్ ఏలూరి పలు అంశాలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఫార్మా రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి ప్రొఫెసర్ లక్ష్మణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు డాక్టర్ ఏలూరి తెలిపారు. అంతర్జాతీయంగా ఫార్మ రంగానికి కేంద్రంగా హైదరాబాద్ నగరం ఎంతో కీర్తిని సంపాదించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఫార్మా రంగాన్ని మరింత విస్తృత పరచాలని, తద్వారా యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డాక్టర్ ఏలూరి కోరారు.



ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


## విజయవాడకు బయలుదేరిన వైసిపి నాయకులు



అగ్ని న్యూస్, దోర్నాల: యర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ నేతృత్వంలో పెద్ద దోర్నాల మండల వైసీపీ కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి, ఎంపీడీవో నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.విజయవాడ లో శుక్రవారం డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు పెద్ద దోర్నాల మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సచివాలయ మండల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి. , బాల కాశయ్య,ఎంఈఓ మస్తాన్ నాయక్, ఏపీవో దర్శనం పోలయ్య,పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, వై చెర్లోపల్లె పంచాయతీకార్యదర్శి అంజని కుమార్, వెలుగు సీసీలు,పర్యవేక్షణలో మండలంలోని అన్నీ గ్రామాల నుంచి బయలుదేరిన వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధం కండి

### - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా




అగ్ని న్యూస్, ఒంగోలు: ఎన్నికల జాబితాలు ఎన్నికల సిబ్బందిని సిద్ధం చేసుకుని రానున్న పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా కోరారుశుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన ఎన్నికల జాబితాలో విడుదల పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వసతులు ఎన్నికల నిర్వహణ సిబ్బంది నియామకం స్ట్రాంగ్ రూములో ఏర్పాట్లు కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల సిబ్బందిని సమాయత్తం చేసి ఎటువంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు డిఆర్ఓ శ్రీలత, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



# వైకాపా ప్రభుత్వ వైఫల్యాలపై 28 నుంచి పాదయాత్ర

అగ్ని న్యూస్, మార్కాపురం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలపై ఈనెల 28వ తేదీ నుండి పాదయాత్ర చేపడుతున్నట్లు జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాదయాత్ర పై చర్చించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ఈనెల జనవరి 28వ తేది నుండి వెలిగొండ ప్రాజెక్టు, ప్రత్యేక జిల్లా కోసం జనసేన పార్టీ తరుపున తాము పాదయాత్ర చేస్తున్నట్టు, ఈ పాదయాత్రకు మరో రెండు రోజుల్లో కమిటీ సభ్యులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వెలుగొండ ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించి పాదయాత్ర చేయుటకు రూట్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీను, మార్కాపురం పట్టణ అధ్యక్షులు డాక్టర్ ఇమామ్ సాహెబ్, మార్కాపురం మండల అధ్యక్షులు తాటి రమేష్, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, జిల్లా లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ శైలజ, పూజ లక్ష్మి, జనసేన నాయకులు విజయరావు.నరసింహ, పిన్నెబోయిన శ్రీనివాసులు, తిరుపతయ్య, దుగ్గిరామిరెడ్డి, షరీఫ్ , సతీష్, బొందిలి అనిల్, బొందిలి మణికంత, బొందిలి చరణ్, యోగేశ్వరారావు, బెల్లంకొండ రామకృష్ణ, ఖాజావలి, ఫణి, పిచ్చయ్య, గుండెబొమ్ము శ్రీనివాసులు, యాదగిరి శివ, శివ కాశీనారాయణ, రసూల్, జి.వి.నారాయణ,ఆవుల వెంకట్, నాగార్జున, రమాకాంత్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)